## విజయవాడ నగర పోలీస్ కమీషనర్ కార్యాలయము

**పత్రికా ప్రకటన** **తేదీ.05-03-2018.**

**<u>టూటౌన్ పోలీస్‌స్టేషన్ పరిధిలోని కొండపైకి ఎక్కిన విద్యార్థులు చీకట్లో దారి తప్పిపోయినారు</u>**

**<u>వారిని పోలీసుసిబ్బంది సురక్షితంగా కుటుంబ సభ్యులకు అప్పగింత</u>**

విజయవాడ, టూటౌన్ పోలీస్‌స్టేషన్ పరిధిలోని అంబాపురం కొండపైకి సరదాగా ఎక్కి ఫొటోలు దిగాలకున్న విధ్యార్థులు చీకటి అవ్వడం వలన దారి తెలియక కొండపై సెల్‌ఫోన్ లైట్ వెలుగులను క్రింద ఉన్న గ్రామస్తులు గుర్తించి పోలీసులకు సమాచారం ఇవ్వగా వారిని సురక్షితంగా క్రిందకు దిపడం జరిగింది.

విచారణలో...విజయవాడ పోట్టి శ్రీరాములు ఇంజినీరింగ్ కళాశాలకు చెందిన సిహెచ్.మిధున్‌కుమార్, బి.చంద్రశేఖర్, మరియు సిద్ధార్థ కళాశాలకు చెందిన షేక్ అబ్దుల్ మస్తాన, కసుమర్తి పావన్ చందర్, కె.అభిషేక్‌తో పాటు మరో విధ్యార్థి ది.4.3.18వ తేది ఆదివారం కావడం వలన సరదాగా గడిపేందుకు ముందుగా డిస్నీలాండ్‌కు వెళ్ళారు. అక్కడ ఖాళీ లేకపోవడంతో అంబాపురం కొండపైకి సరదాగా ఎక్కి ఫొటోలు దిగాలని నిర్ణయించుకుని అనుకున్నదే తడువుగా సాయంత్రం 5.30 గంటల సమయంలో కొండపైకి ఎక్కడం మెదలు పెట్టారు వారిలో ఒక విద్యార్థి తన బంధువుల వివాహం ఉన్నది అని వెను తిరిగి వెళ్ళిపోగా మిగిలిన ఐదుగురు కొండపైకి వెళ్లిన తర్వాత చీకటి పడటంతో వారు కొండ దిగేందుకు ఇబ్బంది పడ్డారు. కొండపైన చీకటిగా ఉండటం వలన సెల్‌ఫోన్ టార్చ్ వెలుగులో కొండపైన తిరుగుతుండగా గ్రామస్తులు గుర్తించి వెంటనే పోలీసువారికి సమాచారం ఇవ్వగా ఘటనా స్థలానికి చేరుకున్న టూటౌన్ ఎస్ఐ శ్రీ సుబ్బారావు గ్రామస్తుల సహకారంతో కొండపైకి ఎక్కి విద్యార్థులను సురక్షితంగా క్రిందకు దించడం జరిగింది.

ఈ క్రమంలో విద్యార్థులను సురక్షితంగా దించడంలో చాకచక్యంగా వ్యవహరించిన టూటౌన్ ఇన్‌స్పెక్టర్ శ్రీ మురళీకృష్ణను మరియు ఎస్ఐ శ్రీ సుబ్బారువును విజయవాడ పోలీస్ కమీషనర్‌గారు అభినందించినారు.

---xx---